తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
25 ఆగష్టు 2026
పేజీలు : 8




## రైతు ఉత్పత్తి దారుల కార్యాలయాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే

**చిలుకూరు,ఆగస్టు 24(జనంసాక్షి):**
చిలుకూరు మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల రైతుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నాబార్డ్ సౌజన్యంతో మండలంలో ఏర్పాటు చేసిన భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్ (ఎఫ్పిఓ) కార్యాలయంను సోమవారం నాబార్డ్ డిడియం రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులందరూ ఈ సంస్థలో సభ్యులుగా చేరి నాబార్డ్ అందించే రాయితీలు, సేవలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. పాలను వివిధ ఉత్పత్తులుగా మార్చి విక్రయించడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆమె వివరించారు. డీడియం రవీంద్ర నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రైతుల అభివృద్ధి లక్ష్యంగా మండలంలో రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘాన్ని ఎఫ్ పి ఓ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ పి పెంటయ్య, పశు వైద్యాధికారి కె వీరారెడ్డి, ఐఆర్డీఎస్ (ఎన్జీవో) వ్యవస్థాపకులు వాడపల్లి రమేష్, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ , తహసీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, సీఈవో అఖిల్ రెడ్డి, చైర్మన్ కొడారు రాము, డైరెక్టర్లు కందుకూరి కృష్ణమూర్తి, నెల్లూరి నాగేశ్వరరావు, మాతంగి వీరస్వామి, ఉబ్బపల్లి మంగమ్మ, పులగం ప్రభాకర్, శిరీష, స్వాతి రాంబాబు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, షేక్ సొంధుమియా,నాయకులు కొల్లు నాగయ్య, పొందూరి రమేష్, గంగిరెడ్డి నాగిరెడ్డి, యడవెల్లి పుల్లారావు, కోల



గురుస్వామి, అల్సకాని వెంకటయ్య, గుండు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



108 వాహనంలో
## సుఖప్రసవం..
○ పండంటి మగబిడ్డ జననం

**గుర్రంపోడు: ఆగస్టు 24 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల వట్టికోడు గ్రామానికి చెందిన తూళ్ల శ్రీలతకు తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే చేరుకున్న సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా కొత్తపల్లి వద్ద నొప్పులు తీవ్రం కావడంతో వాహనంలోనే ప్రసవం నిర్వహించారు.అత్యవసర వైద్య సహాయకుడు వెలుగు సత్యనారాయణ సుఖప్రసవం చేయగా శ్రీలత పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది వెలుగు సత్యనారాయణ, వాహన చోదకుడు శివాజీని కుటుంబ సభ్యులు అభినందించారు.

## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలి

**అశ్వాపురం, ఆగస్టు 24 (జనంసాక్షి):**
సీతారామ ప్రాజెక్టు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి ఆయన మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు.పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని, అదే సమయంలో నాణ్యతా ప్రమాణాలను



ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై సమీక్షించి, ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసేలా కార్యాచరణ

## పెండింగ్ కేసులపై వేగం పెంచాలి: ఎస్పీ రోహిత్ రాజు..
○ గ్రేవ్, ప్రాపర్టీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం..



ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను
## పకడ్బందీగా పూర్తి చేయాలి
కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు- 24 (జనంసాక్షి)**
అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు కలిపి సుమారు 1.75 లక్షల నోటీసులు జారీ చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే 75 వేల నోటీసులు జనరేట్ చేసినట్లు వివరించారు. అనామలీస్ క్రింద సుమారు 80 వేల మంది ఓటర్ల పేర్లలో వ్యత్యాసాలు ఉన్నట్లు తెలిపారు.అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసి, అవసరమైన ఓటర్లను విచారణకు పిలిచేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. నోటీసులు జారీ చేసే సమయంలోనే సంబంధిత ఓటర్లు




విచారణకు హాజరయ్యే సమయంలో సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు, ఆధారాలపై అవగాహన కల్పిస్తున్నామని, ఎస్ఐఆర్ ప్రక్రియపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.వీడియో సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని, నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని తెలిపారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని, విచారణకు



## సిపిఐ సానుభూతిపరుడు ఎర్ర గోవర్ధన్ రెడ్డి మృతి

**నివాళులర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**ఖమ్మం రూరల్, ఆగష్టు (జనంసాక్షి)**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డుకు చెందిన ఎర్ర గోవర్ధన్ రెడ్డి(48) అనారోగ్యంతో సోమవారం ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్,జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి , సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మండల సమితి సభ్యులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, వెన్నం భాస్కర్, మామిడి సుదర్శన్ రెడ్డి, మామిండ్ల నిరంజన్ రెడ్డి, గణపరపు ఉపేందర్, ఘనపరపు నాగయ్య, మామిడి సుదర్శన్ రెడ్డి, పొన్నెకంటి రామకృష్ణ, 28,32 వార్డుల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం..**

**మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి..**



**ఖమ్మం రూరల్, ఆగష్టు 24:(జనం సాక్షి)**

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ సామాజిక భద్రతా పింఛన్లకు అర్హత కలిగి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా సంబంధిత ప్రక్రియను పూర్తి చేసుకోవాలని,పింఛన్లకు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పింఛన్ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. గడువు ముగిసిన అనంతరం అవకాశం ఉండకపోవచ్చని, అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

**జాయింట్ కలెక్టర్కు ఎస్ఎఫ్ఐ వినతి పత్రం**

**ఖమ్మం, ఆగష్టు 24 ( జనం సాక్షి )**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ప్రవీణ్ మాట్లాడుతూ ఖమ్మం నగర కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్మెట్రిక్ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ జనార్ధన్ సమయపాలన పాటించకుండా తనకు ఇష్టం వచ్చినప్పుడు హాస్టల్ కు వచ్చి వెళ్తా ఉన్నాడని. కనీసం విద్యార్థులు ఎంతమంది హాస్టల్లో ఉన్నారు. వారికి భోజనం వండేదానికోసం గాని టిఫిన్ పెట్టేదాని కోసం గానీ ఏం సరుకులు ఇవ్వాలి ఏం కూరగాయలు ఇవ్వాలి అనేటువంటిది పట్టించుకునే దుస్థితి కూడా లేదని అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఇచ్చినటువంటి మెనూ కూడా పాటించకుండా తనకు ఇష్టం వచ్చిన పద్ధతిలో విద్యార్థులకు వండి పెడుతూ ఉన్నటువంటి పరిస్థితి హాస్టల్ లో ఉందని ఖమ్మం డివిజన్ కు సంబంధించిన ఏటీడీవో అదేవిధంగా జిల్లా డిడి పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా వార్డెన్స్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తరచుగా హాస్టల్స్ పై అధికారుల పర్యవేక్షణ ఉంటే వార్డెన్లు సరైన పద్ధతిలో పనిచేస్తారని మెనూ అమలు పరుస్తారని అధికారులు తక్షణమే నిర్లక్ష్యం వీడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ డివిజన్ నాయకులు శ్యామ్ లోహిత్ కుమార్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




## జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

సూర్యాపేట (జనంసాక్షి):



జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే జీవో నెంబర్ 97ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వారం రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ కోసం పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దని, వారి భవిష్యత్తును గందరగోళంలోకి నెట్టడం సరికాదని పేర్కొన్నారు.పాలిటెక్నిక్ విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయవద్దని అన్నారు. డిప్లొమా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే జీవో 97ను ఉపసంహరించుకోవాలన్నారు.పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు విద్యా నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు ఖమ్మంపాటి ఉదయ్, భూక్యా శ్రీనాథ్, చింతపల్లి సంపత్, ధారావత్ బబ్లూ, వెంకట్, చందు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలి

రూపొందించాలని ఆదేశించారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. పనులు పూర్తయితే సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతాం

**ఐటీడీఏ ఎస్డీసీ ట్రైబల్ వెల్ఫేర్ ఆనంద్ కుమార్..**



**భద్రాచలం ఆగష్టు 24 (జనంసాక్షి)**

సుదూర గిరిజన గ్రామాలు నుండి గిరిజన దర్బార్ కు వివిధ సంక్షేమ పథకాల కోసం అర్జీలు పెట్టుకునే గిరిజనులకు అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్ డి సి ట్రైబల్ వెల్ఫేర్ ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గిరిజన దర్బార్లో ఎక్కువ శాతం అర్జీలు సోలార్ ద్వారా తమ పొలాలలో బోరు బావులు తవ్వించుట కొరకు, రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు విప్పించుట కొరకు, పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కొరకు ,స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, యల్ టి ఆర్ భూ సమస్యలు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువులుకు ఆర్థిక సహాయం కొరకు, పంట పొలాలకు నీరు అందించడానికి కరెంటు, బోరు మంజూరీ కొరకు, పోడు భూములకు పట్టాలు ఇప్పించుట, ఆన్లైన్లో పొందుపరచుట కొరకు, రైతుబంధు రుణం ఇప్పించుట కొరకు, కిరాణా షాప్, ఫ్యాన్సీ స్టోర్ రుణాల కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారనీ ఆయన తెలుపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాంబాబు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, హెచ్ ఈ ఓ లింగ నాయక్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఈనెల 27న ఖమ్మంలో జరుగు ఉద్యోగ ఉపాధ్యాయుల**

# మహా ధర్నాను జయప్రదం చేయండి

పెనుబల్లి, ఆగష్టు 24(జనం సాక్షి )



తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐక్యవేదిక జేఏసీ తరఫున ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరగబోయే ఉపాధ్యాయ ఉద్యోగ మహా ధర్నా ను జయప్రదం చేయాలని పెనుబల్లి జేఏసీ మండల నాయకులు వివి రామారావు ఓ ప్రకటనలో లో తెలియజేశారు, సోమవారం వి ఎం బంజర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి టీ క్లాస్ ను ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు వివి రామారావు, వంగా రామారావు, జి వీరస్వామి కె చిన్న రాము, ఎం వెంకటేశ్వర్లు సందర్శించారు, ఈ సందర్భంగా వివి రామారావు మాట్లాడుతూ జూలై 1, 2003 నుండి ఇవ్వాల్సినటువంటి రెండో పీ ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే అమలు పరచాలని కోరారు,అలాగే పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే మంజూరు చేయాలని పెండింగ్ బిల్స్ ని క్లియర్ చేయాలనికోరారు, సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని జీవో నెంబర్ 25ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 10న, హైదరాబాదులోనూ మహా ధర్నా చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోనూ, హైదరాబాదులో జరుగు మహా ధర్నాలో మండలంలోని ఉద్యోగులు ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయవలసిందిగా, ఉద్యోగ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో మండల జేఏసీ నాయకులు వై శ్రీనివాస్, ఎన్ సురేష్, కొప్పుల శ్రీనివాసరావు, డి శ్రీని, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ పార్లమెంట్‌లో చండూరు 'తెలియా రుమాల్' విశిష్టతను చాటుతాం

## మిస్ ఆసియా రష్మీ ఠాకూర్



**చండూరు, ఆగస్టు 24 (జనంసాక్షి)**
తెలంగాణ సంప్రదాయ చేనేత కళా వైభవానికి, చండూరు నేతన్నల అద్భుత నైపుణ్యానికి అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తామని నేషనల్ హ్యాండ్‌లూమ్ బ్రాండ్ అంబాసిడర్, మిస్ ఆసియా కుమారి రష్మీ ఠాకూర్ స్పష్టం చేశారు. చండూరు మున్సిపల్ కేంద్రంలో ఆమె సోమవారం పర్యటించి, మగ్గాలపై నేస్తున్న ఇక్కత్, తెలియా రుమాల్ చీరల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అంతకుముందు స్థానిక శ్రీ మార్కండేశ్వర దేవాలయం వద్ద చేనేత కార్మికులు, పద్మశాలి కుల బాంధవులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం చైర్మన్ పున్న ధర్మేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ.. లండన్‌లోని బ్రిటిష్ పార్లమెంట్‌లో నిర్వహించే ప్రత్యేక సదస్సుకు దక్షిణ భారతదేశం నుంచి తనకు ఆహ్వానం దక్కిందని తెలిపారు. ఈ అంతర్జాతీయ వేదికపై చండూరు ప్రాంతానికి చెందిన సాంప్రదాయ 'తెలియా రుమాల్' వస్త్రధారణతో పాల్గొని, మన చేనేత కళా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్తానని వెల్లడించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ముందే ప్రాచుర్యం పొందిన మన చారిత్రక చేనేత వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హ్యాండ్‌లూమ్స్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎస్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. స్థానిక నేతన్నలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. తిరుమల శ్రీవారికి చండూరు వాస్తవ్యులు చిలుకూరి శ్రీనివాస్ నేసిన వస్త్రాలు అలంకరించడం ఈ ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. అనంతరం పద్మశ్రీ గజం అంజయ్య మాట్లాడుతూ... స్థానిక కళాకారులు జాతీయ స్థాయి అవార్డులకు పోటీపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, మాస్టర్ వీవర్స్ చిలుకూరి శ్రీనివాస్, గంజి యాదగిరి, పద్మశాలి సంఘం నేతలు గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, కోమటి వీరేశం, రావిరాల నగేష్, రాపోలు వెంకటేశం, రాపోలు ప్రభాకర్, గంజి గంగాధర్, గంజి శ్రీనివాసులు, గంజి వెంకటేశం, గుంటి వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, గంజి అశోక్ కుమార్, ఏల శ్రీనివాసులు, తిరందాసు సుధా శ్రీనివాసులు, కిరణ్, చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో విన్నర్స్ స్టడీ హాల్ ప్రారంభం

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్‌నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి) :**
పట్టణంలో చదువుకునే విద్యార్థులకు, పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన విన్నర్స్ స్టడీ హాల్ ను సోమవారం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఎన్ఎస్‌పీ క్యాంపు ప్రాంగణంలో ఉన్న స్కూల్లో 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. స్పందించిన చైర్మన్ త్వరలోనే ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విన్నర్స్ స్టడీ హాల్ నిర్వాహకులు అనిల్ రెడ్డి, విష్ణు మాట్లాడుతూ అభ్యర్థులకు ప్రశాంత వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో స్టడీ హాల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లిలో ఘనంగా జనం సాక్షి రిపోర్టర్ రాంబాబు జన్మదిన వేడుకలు



**మాడుగులపల్లి, అగస్టు 24( జనంసాక్షి):**
మాడుగులపల్లి మండల కేంద్రంలో జనం సాక్షి దినపత్రిక రిపోర్టర్ దర్శనం రాంబాబు జన్మదిన వేడుకలను సోమవారం రోజున మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, రాంబాబుతో కేక్ కట్ చేయించి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విలేఖరిగా జనం సమస్యలను వెలికితీస్తూ, సమాజ శ్రేయస్సుకు రాంబాబు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ వేడుకల్లో మండల పరిధిలోని వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు.



# ప్రజా సమస్యలపై బీజేపీ వినతిపత్రం

**చింతపల్లి, ఆగస్టు 24(జనంసాక్షి)**
చింతపల్లి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో పలు ప్రజా సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ నేతృత్వంలో మండల నోడల్ అధికారి మండల రెవెన్యూ అధికారిలను కలిసి సమస్యలను వివరించారు. చింతపల్లి ఎక్స్‌రోడ్డు నుంచి మండల కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో నెలకొన్న లో–ఓల్టేజీ సమస్య, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయకపోవడం, సెరికల్చర్ భూమిలో గోమాంసం విక్రయ దుకాణం ఏర్పాటు, బీసీ కాలనీలో మురుగునీరు నిలిచి డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడపు రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, వార్డు సభ్యులు నల్ల సైదులు, బూత్ అధ్యక్షుడు గజ్జె అభినవ్, నాయకులు బొడ్డు మహేష్, మోర వెంకటరమణ, సోమరాజు ప్రదీప్, కదారి సతీష్ యాదవ్, కదారి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# తీర్మానాల అమలులో అవకతవకలు ఆరోపణలు



**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఆరు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో నాలుగు పంచాయతీరాజ్ శాఖకు, రెండు విద్యు త్ శాఖకు సంబంధించినవని అధికారులు తెలిపారు. ముఖ్యంగా చింతలపాలెం గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానాల అమలులో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ 11వ వార్డు సభ్యురాలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 11వ వార్డులో సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, స్మశానవాటికలో బోరు ఏర్పాటు, మట్టి తోలించడం, హౌస్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు తీర్మానాలు చేసినప్పటికీ, వాటిని చేపట్టకుండా ఎలాంటి తీర్మానం లేని ఇతర పనులను చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.
ఈ ఆరోపణలపై చింతలపాలెం సర్పంచ్‌ను వివరణ కోరగా, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను అవసరానికి అనుగుణంగా ముందుకు, వెనుకగా చేపడుతున్నామని తెలిపారు. కచ్చితంగా తీర్మానం చేసిన పనులు మాత్రమే చేస్తాం అని తెలిపారు.

# ఆర్థిక సాయం అందజేత

**చౌటుప్పల్ ఆగస్టు 24(జనంసాక్షి)**
ఈ నెల 20న వనస్థలిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆశ వర్కర్ యాట యాదమ్మ గ్రామా మాజీ సర్పంచ్ నెట్టు యాదయ్య, సర్పంచ్ తంగేళ్ల వెంకటేష్, వార్డు మెంబర్ నెట్టు అంజయ్యలు పరామర్శించారు. హస్తినాపురంలోని 'అగస్త్య' ఆసుపత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని, వైద్యుల అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.



# రైతాంగం గొప్ప వ్యవసాయరంగ నిపుణున్ని కోల్పోయింది

## సారంపల్లి మల్లారెడ్డి మరణం తీరని లోటు : పల్లె వెంకటరెడ్డి



**హుజూర్ నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉమ్మడి రాష్ట్ర రైతాంగం గొప్ప వ్యవసాయరంగ నిపుణి కోల్పోయిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, ఏఐకేఎస్ అఖిలభారత నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతి చెందారని, వారి మరణం పార్టీకి, రైతాంగానికి తీరని లోటన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో రైతాంగ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆరుదశాబ్దాలకు పైగ అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సాగునీరు వ్యవసాయకరంగానే కావాల్సిన రైతాంగానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సూచనలు సలహాలు ఇచ్చిన మేధావి అన్నారు. ఎన్నో పుస్తకాలు రాసిన ఘనత ఆయనదన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ, రైతు సంఘం నాయకులు కంకణ బద్దలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాశం వీరబాబు, రేపాకుల మురళి, సంఘ మండల కార్యదర్శి పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు తురక వీరయ్య, పిట్టల నాగేశ్వరరావు, చిన్నని వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, చింతకాయల మల్లయ్య, గణపవరపు శ్రీను, లక్ష్మీ నరసమ్మ, చందాల భిక్షం, నెట్టే వెంకటేశ్వర్లు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి

# విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

### బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జనిగ సందీప్

**హుజూర్‌నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి):**
పట్టణంలోని 15వ వార్డు ముత్యాలమ్మ వీధిలో గల ఎంపీపీఎస్-1 పాఠశాల (యుపిఎస్ నెం.1) ప్రభుత్వ నూతన భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోవడంతో సుమారు 100 మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జనిగ సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనిగ సందీప్ మాట్లాడుతూ
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణానికి టెండర్లు పిలిచి, నిధులు కేటాయించి పనులు ప్రారంభించినట్లు సందీప్ తెలిపారు. అయితే ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా పనులు పూర్తి కాకపోవడంపై ఆయన ప్రశ్నించారు. ఇంతకాలం గడిచినా విద్యార్థులకు సొంత భవనం అందుబాటులోకి రాకపోవడం ఏమిటని, ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి దిక్కెవరో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.

**రోడ్డుపైనే విద్యార్థుల చదువులు**
భవన నిర్మాణంలో ఇప్పటికే కొంతమేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను పూర్తి చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందో అధికారులు సమాధానం చెప్పాలని సందీప్ కోరారు. భవనం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు రోడ్డుపై కూర్చొని విద్యాభ్యాసం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రోడ్డుపై విద్యార్థులు కూర్చోవడం వారి భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని, దీనిపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

**నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
పాఠశాల భవన నిర్మాణానికి మంజూరైన నిధులు ఎంత? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ఎన్ని పనులు పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పనులు మిగిలి ఉన్నాయి? నిర్మాణ పనులు ఎందుకు నిలిచిపోయాయి? అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరపాలని జనిగ సందీప్ డిమాండ్ చేశారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు**
విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో ముడిపడిన పాఠశాల భవన నిర్మాణాన్ని అత్యవసర అంశంగా పరిగణించాలని సందీప్ కోరారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, విద్యార్థులకు



సురక్షితమైన తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావాలని ఆర్డీఓ కు విజ్ఞప్తి చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రుల తరఫున ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.





# ఉచిత పథకాలు పెట్టి ప్రజలుని మభ్యపెడుతున్నారు

### మాజీ శాసనసభ్యురాలు గొంగడి సునీత మహేందర్ రెడ్డి

**జనం సాక్షి ఆగస్టు (24) ఆత్మకూర్ (ఎం)**
సోమవారం రోజున మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు గొంగడి సునీత మహేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యే మంత్రులు పెద్ద పెద్ద స్కామ్ లు భూ దందాలు చేస్తున్నారు. మండల నాయకులు ఏమో మట్టి ని చెరువు మట్టిని ప్రభుత్వ పథకాలు ను అమ్ముకుంటున్నారు. లేదంటే కాళీ స్థలం కనపడితే కబ్జా చేస్తున్నారు. అని మాజీ శాసనసభ్యులు గొంగడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఉచిత పథకాలు పెట్టి ప్రజలు ను మభ్యపెడుతున్నారు . రైతులకు యూరియా యాప్ లో పెట్టి అవి బుక్ అవడం లేదు, అలానే ప్రతి మండలాలలో నీటి సమస్య వున్నా దానికి ఎలాంటి పరిష్కారం లేదు కాని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు, అలానే ఇప్పుడు ప్రతి ఒక్కదాని కూడా దందా లు గా చేస్తున్నారు. అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు యాస ఇంద్రరెడ్డి స్థానిక సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ మరియు మండల నాయకులు నాతి రాజు గౌడ్ రంగా సత్యనారాయణ కోరే బిక్షపతి హైమద్ విశాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో హమాలీ రేట్ల పెంపు

**హుజూర్‌నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి) :**



హుజూర్‌నగర్ వర్తక సంఘం భవనంలో టిఆర్ఎస్కెవి - బి ఆర్ టి యు నియోజకవర్గ కార్మిక సంఘం, హమాలీ యూనియన్, వర్తక సంఘం ప్రతినిధుల సంయుక్త సమావేశం సోమవారం జరిగింది. హమాలీ ఎగుమతి-దిగుమతుల రేట్లు పెంచే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. పరిస్థితిని ఆలోచించి వర్తక సంఘ పెద్దలు సానుకూలంగా స్పందించి హమాలీ రేట్లు పెంచేందుకు అంగీకరించారు. ఈసమావేశంలో బి ఆర్ టి యు నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, హమాలీ అధ్యక్షులు గొట్టె సైదులు, వర్తక సంఘ అధ్యక్షులు అయ్యప్ప బోనాల కృష్ణారావు, కార్యదర్శి కమిటీ, వర్తక సంఘ కమిటీ సభ్యులు వెచ్చా కృష్ణ, ఉప్పల రమేష్, ఆనంద్, బి ఆర్ టి యు పట్టణ కార్యదర్శి ముసంగి శీను, హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి ములకలపల్లి సురేష్, కోశాధికారి పులి నరసింహారావు, కనకారావు, సీనియర్లు, మేస్త్రీలు వెంకన్న, ధనుంజయ, రామయ్య, కోటేశ్వరరావు తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట (జనంసాక్షి):**
ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక అవగాహన పోస్టర్ ను కలెక్టరేట్ లో సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్ సేవలు, పొదుపు, రుణాలు, బీమా, పింఛన్, డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, ఎల్డీఎం వెంకటనాగ ప్రసాద్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, జిల్లా కౌన్సిలర్స్ శ్రవణ్ కుమార్, రాంబాబు, అశోక్, రామకృష్ణ, నరేష్, లక్ష్మణ్, వెంకటేష్, మాధవిపాల్గొన్నారు.

# తృటిలో తప్పిన విద్యుత్ ప్రమాదం

### గొర్రెల కాపరికి కరెంట్ షాక్..



**చింతపల్లి, ఆగస్టు 24(జనంసాక్షి)**
చింతపల్లిమండల కేంద్రంలోని బీసీ కాలనీ సెంటర్‌లో ఊర్లోకి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తృటిలో పెను ప్రమాదం తప్పింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి హెచ్చరిక సూచికలు, రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఓ గొర్రె మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైంది. ఈ విషయాన్ని గమనించని గొర్రెల కాపరి దానిని పట్టుకునేందుకు ప్రయత్నించగా అతనికి కూడా విద్యుత్ షాక్ తగిలింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి పరిస్థితిని గమనించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేయడంతో గొర్రెల కాపరి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడం, ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయకపోవడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తగిన రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, స్పష్టంగా కనిపించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజలు, పశు వుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు...



# విధ్యార్ధులకు త్రాగు నీరు వసతి కల్పించిన మండల విధ్యాధికారి

చిలుకూరు,ఆగస్టు 24(జనంసాక్షి):
మండలంలోని రామాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు మండల విద్యాధికారి ఎన్.జి. శివకుమారి ఆధ్వర్యంలో బోరు వేయించి నీటి పంపును ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ చర్య అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, ఐ రామాంజలి దేవి, చందా రాములు, డి వెంకట్ రెడ్డి, ఎస్ అరుంధతి, ఎన్ పరిమళమ్మ, కె వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి, ఏఏపీసీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడాలి



ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న న్యాయవాది కమతం నాగార్జున

**హుజూర్ నగర్, ఆగస్టు 24 (జనంసాక్షి) :** కోట్ల రూపాయలు విలువచేసే 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని, అదే విధంగా నిత్యం ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న సిద్ధం వెంకటరత్నం, అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది కమతం నాగార్జున ప్రజావాణిలో సోమవారం హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని శివాలయం వెనుక, వేపలమాదరం రోడ్డుప్రక్కనే గల సర్వే నెంబర్ 874లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమిని జెసిబి తో చదునుచేసి, కంపచెట్లు తొలగించి కొంతమేర భూమికి పెన్సింగ్ వేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే సర్వేనెంబర్ లో గల 18ఎకరాల భూమిని సిద్ధం వెంకటరత్నం,అతని అనుచరులు గతంలో కబ్జా చేసి జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నం చేయగా ప్రభుత్వం ఆ భూమిని 2020లో స్వాధీనం చేసుకొని మెగా పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అప్పటికే ఈ సర్వే నెంబర్ 874లో సిద్ధం వెంకటరత్నం పేరిట, అతను బంధువుల పేరిట సుమారు 2 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి జీవో 59ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 1994లో ప్రభుత్వం బీసీ కాలనీలో ప్రభుత్వ ఇంటి స్థలం ఇవ్వగా, ఆ భూమిని ఇతరులకు విక్రయించి నిత్యం ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నట్లు ఆరోపించారు. మేళ్లచెరువు రెవిన్యూ సర్వేనెంబర్ 1057లో కూడా ప్రభుత్వ భూమికి దొంగ పట్టాలు సృష్టించి భూమిని విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం వేపల మాదారం రోడ్డులో సర్వే నెంబర్ 874లో గల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, ఈ విషయంపై విచారణ జరిపి సిద్ధం వెంకటరత్నంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వ భూమిని కాపాడాలని ఫిర్యాదులో కమతం నాగార్జున పేర్కొన్నారు.






## అర్హత ఉన్న ప్రతి మహిళ సంఘ సభ్యురాలి ఉండాలి

### మండల ప్రత్యేక అధికారి జితేందర్

**కనగల్లు, ఆగస్టు 24 (జనం సాక్షి)** సమ భావన సంఘాలలో అర్హత కలిగివున్న ప్రతి మహిళ సభ్యురాలుగా నమోదయ్యే విధముగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని మండల ప్రత్యేక అధికారి ఏ జితేందర్ కోరారు. మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు రాయల రాజేశ్వరి అధ్యక్షతన సోమవారం సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హత ఉండి సంఘాలలో చేరని వారు ఇప్పటికీ 1448 మంది మహిళలు ఉన్నారని వారు సంఘంలో సభ్యురాలుగా చేరే విధంగా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు, కిశోర బాలికలకుప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. 2026-27 సంవత్సర ఆర్థిక ప్రణాళిక లో భాగంగా బ్యాంకు లింకేజీ ద్వారా 857 సంఘాలకు గాను 39 కోట్ల 55 లక్షల 61 వేల రూపాయల తో 632 మందికి ఎంటర్ప్రైజెస్, 487 మందికి ఎక్జిస్టింగ్ ఎంటర్ప్రైజెస్, 145 మందికి కొత్త ఎంటర్ప్రైజెస్ ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీనిధి రుణాల ద్వారా 4 కోట్ల 94 లక్షల 57 వేల రూపాయలతో వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు కోళ్ల పెంపకం, గొర్రె పొట్టేళ్ల పెంపకం, చాపల ఉత్పత్తి, పాల ఉత్పత్తి, పెంచుకోవడానికి ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. మహిళా రైతులు ఫాం పాండు, స్కిల్ డెవలప్మెంట్ తో పాటు స్వయం ఉపాధి కల్పించుకునేలా వారిని ప్రోత్సహించాలని తెలియజేశారు. అనంతరం బేటి బచావో-బేటి బడ ఓ కార్యక్రమం పైన ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ద్వారా బాలికలపై జరిగే అఘాయిత్యాలు, వాటిని రూపుమాపడానికి ప్రభుత్వాలు తీసుకువచ్చే చట్టాలపై అవగాహన కల్పిస్తూ బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలికల విద్య, ఆరోగ్యం పరిశుభ్రత ,లింగ వివక్షత, డిజిటల్ మోసాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. సమావేశంలో 2025-26 సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై నివేదికను అధికారులు చదివి వినిపించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ వేద రక్షిత, డిపిఎం సోమయ్య, ఏపీఎం డి మహేశ్వర రావు, డి ఎం జి సత్తిరెడ్డి, సీసీలు ఎల్ విజయకుమారి, సిహెచ్ ప్రభాకర్, పోతేం ఇద్దయ్య, నీ జాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, ఎమ్మెస్ సిబ్బంది ఎన్ లలిత, ఎన్ ధనలక్ష్మి, గ్రామ సంఘ అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని ఉన్నత పదవులను పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట పట్టణ బీజేపీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన బూర మల్సూర్ గౌడ్ ను పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం,జిల్లా నాయకులు సుంకర కిరణ్, ముద్దంగుల యాదగిరి, బెజవాడ జగన్,వెంకన్న గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పండ్ల తోటల పెంపకానికి రూ.6 లక్షల చెక్కుల పంపిణీ



**పి.ఏ.పల్లి /గుడిపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):** గుడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విబి -జి రామ్ జి పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకానికి సంబంధించిన సుమారు రూ.6 లక్షల విలువైన చెక్కులను రైతులకు సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి రైతులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సన్నకారు,చిన్నకారు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఒక వరం లాంటిదని అన్నారు.గ్రామంలోని రైతులందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకుని పండ్ల తోటలను పెంచాలని సూచించారు.పండ్ల తోటల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాన్ని పచ్చదనంతో కళకళలాడేలా ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్,వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటకు రైల్వేలైన్ సాధించి తీరుతాం

○రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు

○సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట ప్రజలకు చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ ను సాధించుకునేందుకు బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యేలు గుమ్మడి నరసయ్య, సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.జాతీయ రహదారి 65కు సమాంతర బుల్లెట్ ట్రైన్ సాధన కోసం బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో సోమవారం జర్నలిస్టులు పాల్గొన్నారు.దీక్షలో పాల్గొన్న జర్నలిస్ట్ జేఏసీ నాయకులు వజ్జె వీరయ్య, గుండా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతమంతా సామాజికంగా,ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.మొదటగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ జరిగినప్పటికీ దానిని పక్కదారి పట్టించి రాజకీయాలు చేశారని అన్నారు. రైల్వే లైన్ ఉన్న వైపే మరో రైల్వే లైను వేయడంలో అర్థం లేదన్నారు.ఇప్పటికైనా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి మొదట కేటాయించినట్లుగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ జరగాలన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం రైల్వే సాధన సమితి అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతి పోరాటానికి తమ వంతు మద్దతు ఉంటుందన్నారు. ఈ దీక్షలో జర్నలిస్ట్ జేఏసీ నాయకులకు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మందాది డేవిడ్ కుమార్, పోలబోయిన కిరణ్, రాపర్తి శ్రీనివాస్, తదితరులు సంఘీభావం తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చడంలో జరిగిన తప్పిదాన్ని పాలకులు వెంటనే సరిదిద్దుకొని నేషనల్ హైవే 65 రహదారి వెంట బుల్లెట్ ట్రైన్ సాధన అలైన్మెంట్లు కొనసాగించి జాతీయ రహదారి 65 వెంట ఉన్న పట్టణాలకు న్యాయం చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బుల్లెట్ రైల్ సాధన సమితి అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు జర్నలిస్టులు పాల్గొనగా వారి దీక్షకు సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, వెలుగు వెంకన్న, రమణాచారి,మల్లు నాగార్జున రెడ్డి, ధర్మార్జున్,కొత్తపల్లి శివకుమార్, రేణుక,కర్నాటి కిషన్, చలమల నరసింహ, బుర్ర వెంకటేశ్వర్లు, కునుకుంట్ల సైదులు,మట్టపల్లి సైదులు, వెలుగు వనిత, పేర్ల నాగయ్య, నేరెళ్ల మధు, సట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ శాసనసభ్యురాలు

**జనం సాక్షి ఆగస్టు (24) ఆత్మకూర్ (ఎం)** మండల కేంద్రం లో సోమవారం రోజున చామపూర్ గ్రామానికి చెందిన ఎండి జమాల్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగడి సునీత మహేందర్ రెడ్డి





## పోలీస్ జాగిలాలతో టేకులపల్లి లో విస్తృత తనిఖీలు

**టేకులపల్లి,ఆగస్టు 24(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఇల్లందు డి.ఎస్.పి యు.వెంకన్న బాబు సూచనల మేరకు గంజాయి, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ ను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో టేకులపల్లి మండలంలోని నిర్మాణుష్య ప్రదేశాలలో, టేకులపల్లి లోని కిరాణా షాపులలో, పాన్ షాపులలో సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.టేకులపల్లి సీఐ బి. సత్యనారాయణ టేకులపల్లి ఎస్సై కె. తిరుపతి పోలీస్ జాగిలంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించినసమాచారం ఉంటే తమకు తెలియచేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి విషయం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి వంటి మాదకద్రవ్యాలను త్రాగిన, కలిగి ఉన్న చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు.ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో దరఖాస్తు అందజేస్తున్న రైతు

జాజిరెడ్డిగూడెం మండల **ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం అని ఎంపీడీవో పల్లపు ఝాన్సీ, తహసిల్దార్ భాషపాక శ్రీకాంత్



అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బాలు నాయక్, గణేష్, కుమారస్వామి, సతీష్, సిద్ధార్థ, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, అటవీశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ బిచ్చునాయక్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళల వలన వికాసం పెంపొందుతుంది

జాజిరెడ్డిగూడెం మండల **ఆగస్టు 24 (జనంసాక్షి):** గ్రామీణ సంస్కృతి-సాంప్రదాయాలు, ప్రజా కళలు మానవ జీవిత వికాసానికి ఎంతో దోహదపడతాయని,



అలాంటి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పర్సాయపల్లి గ్రామంలో డప్పు కళాకారులకు డప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకుడు పందిరి యుగంధర్, సర్పంచులు బానోతు సైదులు, బొడ్డు ఇందిరసోమరాజు, నున్న యాదగిరి, ఉప సర్పంచ్ రాందాస్, మిర్యాల వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు కళాకారులు పాల్గొన్నారు.



## సింగరేణి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే సాంస్కృతిక నాటకోత్సవాలు

**టేకులపల్లి, ఆగస్టు 24(జనంసాక్షి):**
సామాజిక చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నాలుగు రోజులపాటు సాంస్కృతిక నాటకోత్సవాలను నిర్వహించనున్నట్లు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య తెలిపారు. సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షాసమావేశంలో నాటకోత్సవాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి 30వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 27న టేకులపల్లి సింగరేణి కాలనీలోని సి.ఇ.ఆర్. క్లబ్‌లో డా. బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా "సంఘం శరణం గచ్ఛామి" నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఆగస్టు 28న మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్రఆధారంగా "సత్యశోధన" నాటకాన్ని ప్రదర్శించనున్నారు.ఆగస్టు 29న ఇల్లందు జే.కే. కాలనీలోని సి.ఇ.ఆర్. క్లబ్‌లో "సంఘం శరణం గచ్ఛామి", ఆగస్టు 30న ఇల్లందు ఓల్డ్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో "సత్యశోధన" నాటకాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.ఈ నాటకాల ద్వారా సామాజిక సమానత్వం, విద్య, హక్కులు, సామాజిక చైతన్యం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు జి.ఎం. పేర్కొన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాల ను విజయవంతం చేయాలని జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య కోరారు.

# గురువులకు భద్రత లేని విద్యావ్యవస్థ ఎటు వెళ్తోంది

- గురువులను గౌరవించే సమాజమే జ్ఞానవంతమైన సమాజం
- ప్రిన్సిపాల్ రూపా రెడ్డి ఘటన పునరావతం కాకుండా చూడాలి
- ఎన్ఐఎస్ఏ జాతీయ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ





**కొండమల్లేపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లాలో ఒక పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఆమె వద్ద చదువుతున్న ఇద్దరు పదో తరగతి విద్యార్థులే అత్యంత దారుణంగా హత్య చేశారనే ఘటన సభ్య సమాజాన్నిగ్భ్రాంతికి గురిచేసిందని పోలీసుల దర్యాప్తు వివరాల ప్రకారం నిందితులిద్దరు డబ్బు దొంగిలించడం గతంలో జరిగిన విషయాలపై కక్ష వంటి కారణాలతో ముందస్తుగా పథకం వేసి ఈ నేరానికి పాల్పడి బాధితురాలిపై అనేకసార్లు కత్తితో దాడి చేసి హతమార్చడం సిగ్గుచేటు అని నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు కులభూషణ్ శర్మ (హర్యానా) ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారు మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ లో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంఘటనని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎటువైపు వెళ్తున్నారో అర్థం చేసుకోవాలని నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు కులభూషణ్ శర్మ (హర్యానా) ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలని వాళ్లు ఎవరితో ఎక్కడెక్కడ తిరుగుతున్నారు అనే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే సాధ్యమైనంత వరకు పిల్లల్ని మొబైల్స్ కు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ సంఘటనపై ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధ్యాయులపై ఎవరైనా దాడి చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని తెలిపారు. పిల్లల్ని పాఠశాలలో ఉపాధ్యాయులు మందలించినప్పుడు తల్లిదండ్రులు గమనించి దానికి గల వివరాలు తెలుసుకోవాలి కానీ ఉపాధ్యాయులపై దాడి చేయడం ఘర్షణకి దిగడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారని వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రెసిడెంట్ పరంజ్యోతి మాట్లాడుతూ మనదేశ సంస్కృతిలో మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ అని గురువులకు అత్యున్నత స్థానం ఇచ్చామని విద్యార్థులు తప్పులు చేసినప్పుడు మందలించడం, క్రమశిక్షణ నేర్పించడం, చెడు మార్గంలో వెళుతున్నప్పుడు అడ్డుకోవడం ఉపాధ్యాయుని బాధ్యతలో భాగం అన్నారు. ఇటీవల రాజస్థాన్ హైకోర్టు కూడా విద్యార్థుల హాజరు, చదువు, క్రమశిక్షణ విషయంలో ఉపాధ్యాయులు సాధారణ విధుల్లో భాగంగా మందలించడాన్ని తప్పుగా చూడలేమనే భావనను వ్యక్తం చేసిందన్నారు. పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు విద్యార్థులకు మనోధైర్యం నింపారు. పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కంటే విలువలను ఇవ్వడం సౌకర్యాలు ఇవ్వడం కంటే సంస్కారం ఇవ్వడం చదువు చెప్పించడం కంటే మంచి మనిషిగా జీవించడం నేర్పించడం చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావు, అభిలాష్, ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ప్రభాకర్ రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, మారం ఆనంద్ రెడ్డి, శ్రవణ్, జంగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుకు ఘన స్వాగతం బూర్గంపహాడ్ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పినపాక నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు నుంచి మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపం వరకు బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గులాబీ సైన్యం పెద్ద సంఖ్యలో బైక్‌లతో ర్యాలీలో పాల్గొని రేగ కాంతారావుకు పూలమాలలు, టపాసులతో ఘన స్వాగతం పలికింది. అనంతరం కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి నాయకుల సమావేశంలో రేగ కాంతారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతతో పాటు మండల, పట్టణ నాయకులు, కొనకంచి శ్రీను, యువజన నాయకులు గోనెల నాని, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుంతలమయంగా సీతారామ కెనాల్ బ్రిడ్జి- ప్రమాదం పొంచి ఉంది

బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జిపై అడుగు లోతు వరకు గుంతలు ఏర్పడటంతో పాటు ఇనుప రాడ్లు పైకి తేలి కనిపిస్తున్నాయి. దీంతో నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే కొద్దికాలానికే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గుంతల్లో వాహనాల చక్రాలు పడటంతో అదుపుతప్పే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రమాద ముప్పు మరింత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. శాశ్వత మరమ్మతులు చేపట్టాలి రద్దీగా ఉండే ఈ బ్రిడ్జిపై తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ నాణ్యతపై కూడా సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల నుంచి వివిధ రకాల పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం, ప్రజల భద్రతకు సంబంధించిన మౌలిక వసతుల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని వాహనదారులు పేర్కొంటు న్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి రాకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జిని పరిశీలించి, గుంతలు, పైకి తేలిన ఇనుప రాడ్లను తొలగించి, నాణ్యతా ప్రమాణాలతో శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# మండలంలో రూ.6.89 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## చింత చెట్టు కింద రచ్చబండ నిర్వహించిన ఎమ్మెల్యే

ములకలపల్లి ఆగస్టు 24 జనంసాక్షి :
ములకలపల్లి మండలంలో ప్రజల మౌలిక వసతులకు, అభివృద్ధికి పనులకు పెద్దపీట వేస్తూ సోమవారం రూ.6.89 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. పాతగుండాలపాడులో రూ.6 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు, రూ.12 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పాత గుండాలపాడు గ్రామంలో రచ్చబండ రూపంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. అన్ని శాఖల మండల అధికారులు పాల్గొని అక్కడ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు తెలిపారు. తిమ్మంపేట పంచాయతీ



అనందపురం ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.10 లక్షలతో శంకుస్థాపన, పొగళ్లపల్లి పంచాయతీ కొబ్బరిపాడు ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్‌కు రూ.7 లక్షలు, సెకండరీ స్కూల్ సెంటర్ కాంపౌండ్ వాల్‌కు రూ.5 లక్షలు, రాజుపేట ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్‌కు రూ.15 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, తాసిల్దార్ స్వాతి బిందు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్ఐ మధు ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు, ఇతర మండల అధికారులు, సర్పంచులు కారం వెంకటేష్, కుంజా వినోద్, మడకం రవి, తుర్రం శ్రీనివాసరావు, కల్లూరి కిషోర్, ఈర్ల రామ్మోహన్ రావ్, తాంత్ర ప్రభాకరరావు, గాడి తిరుపతిరెడ్డి, కారం సుధీర్, కారం రాము, సోయం నాగరాజు, కొప్పుల రాంబాబు, మడకం శ్రీనివాసరావు ఇతర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ రాష్ట్ర తొమ్మిదవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి,ఆగస్టు 24(జనంసాక్షి):
అఖిలభారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ మహాసభ పోస్టర్లు ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం కల్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన టేకులపల్లిలో సోమవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలను మంచిర్యాలలో సెప్టెంబర్ 8,9 తేదీలలో జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర మహాసభలు ఖమ్మంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో జరగనున్నాయి. కేంద్ర మహాసభల సందర్భంగా సెప్టెంబర్ 28న ఖమ్మంలో వేలాది మంది రైతు కూలీలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలియజేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి రాష్ట్ర మహాసభకు 50 మంది ప్రతినిధులను, కేంద్ర సభలకు 25 మంది ప్రతినిధు లను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు భద్రాద్రి జిల్లా నుండి 3000 మంది రైతు కూలీలను కదిలించ నున్నట్లు వారు తెలియజేశారు.రైతు కూలీల ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం భవిష్యత్తులో మరింత నిర్మాణాత్మక కృషి చేయ నున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో రైతాంగ సమస్యలపై చర్చించను న్నట్లు వివరించారు. ఈ మహాసభలలో మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాలతో చేసు కున్న అసమాన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితి నెలకొని ఉందని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు తగిన ప్రణాళికను ఇప్పటినుండి సిద్ధం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా లో భాగస్వామ్య సంఘంగా ఉన్న అఖిల భారత రైతుకుల సంఘం విషయాల ఐక్య ఉద్యమాలకు బాసటగా



నిలవను న్నదని అన్నారు. ఉదయం 3 గంటలకు అమరత్వం పొందిన రైతు నాయకులు (సిపిఎం) సారంపల్లి మల్లారెడ్డికి జిల్లా కార్యవర్గం జోహార్లు అర్పిస్తూ, సంతాపాన్ని ప్రకటించింది. తెలంగాణ రైతు ఉద్యమం లో ముఖ్య భూమిక పోషించిన సీనియర్ నాయకులై న మల్లారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఎస్.కె ఉమర్, భూక్యా హర్య, పూనెం రంగయ్య, బచ్చలి సారయ్య, గడ్డం లాలయ్య, గుగులోతు రామచంద్రు, కొమరం సత్యనారాయణ, మూడు మాలు, గోగ్గెల రాజు, కుంజ కృష్ణ, పూనం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులపై వేగం పెంచాలి

## ఎస్పీ రోహిత్ రాజు..

○ గ్రేవ్, ప్రాపర్టీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం..

బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)
పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యతతో కూడిన దర్యాప్తు ద్వారా సత్వర పరిష్కారం చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ స్వాగతం పలకగా, పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ.. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సిబ్బందికి సూచించారు. కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి పోలీస్ స్టేషన్‌లో నమోదైన యూఐ, గ్రేవ్, ప్రాపర్టీ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా దొంగతనం, ప్రాపర్టీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని రికవరీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గత నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు.

### ఆధునిక సాంకేతికతను వినియోగించాలి

స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ.. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ-సాక్ష్య, నాట్‌గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.
ఈ తనిఖీలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు ఎం. ప్రసాద్, రామ్మూర్తితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి: కలెక్టర్ దివాకర టీఎస్

సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, డీటీ అన్సారీ, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోతి దాడిలో విద్యార్థినికి గాయాలు

బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలోని పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో కోతి దాడిలో ఏడో తరగతి విద్యార్థిని గాయపడిన ఘటన సోమవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. పాఠశాలలో ఇంటర్వెల్ సమయంలో విద్యార్థినిపై కోతి అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచింది. దీంతో భయాందోళనకు గురైన బాలిక విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిపింది. వెంటనే పాఠశాల సిబ్బంది ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని బాలికను భద్రాచలం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.పాఠశాల పరిసరాల్లో కోతుల సంచారం పెరిగిన నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## భద్రాచలం రోటరీ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు

**భద్రాచలం ఆగస్టు 24 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 పరిధిలో భద్రాచలం రోటరీ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ సుదీర్ బిలానీ అన్నారు. భద్రాచలం రోటరీ క్లబ్ అధికారిక పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీ వెంకటేశ్వర హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిస్ట్రిక్ట్ పరిధిలోని 109 రోటరీ క్లబ్‌లలో భద్రాచలం రోటరీ క్లబ్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా క్లబ్ పూర్వ అధ్యక్షులు, సభ్యులు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రమని, అధికారిక పర్యటనలో భాగంగా ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో భద్రాచలం ప్రాంత ప్రజలకు మరింత ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం రోటరీ క్లబ్ ద్వారా ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఒక పెద్ద ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి రోటరీ సేవలను మరింత విస్తరించేందుకు క్లబ్ సభ్యులతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ అజీమ్, కార్యదర్శి పి. రాజేష్, కోశాధికారి కొత్త రామకృష్ణ, పూర్వ అధ్యక్షులు యశోద రాంబాబు, మోతుకూరి వీరయ్య, బాబు, కటుకూరి ప్రభాకర్, గుప్త, జకరయ్య, ఎం.డి. రఫీ, ముని కేశవ్, గడికొండల నాగేశ్వరరావు, వసంతరావు, దారా బాలాజీ, పి. మహాలక్ష్మి, మధు, వి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలి

**అశ్వాపురం, ఆగస్టు 24 (జనంసాక్షి):**

మండల కేంద్రంలో తొలగించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతూ మాల జేఏసీ నాయకులు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.అంబేద్కర్ విగ్రహం తొలగింపు అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, విగ్రహాన్ని అదే ప్రదేశంలో తిరిగి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు తగిన గౌరవం కల్పించేలా అధికారులు స్పందించాలని మాల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.



# రేషన్ డీలర్ ఎంపికలో అవకతవకలు

## న్యాయం చేయాలంటూ ప్రజావాణిలో వినతి

**కల్లూరు ఆగస్టు 24(జనంసాక్షి)**

2023లో జరిగిన రేషన్ షాప్ డీలర్ల ఎంపికలలో అధికారులు అవకతవకలకు పాల్పడి తనకు అర్హత ఉన్న ఎంపిక చేయకుండా ఇంటర్వ్యూకి హాజరుకాని వ్యక్తికి మార్కులు వేసి ఎంపీక చేసి తనకు అన్యాయం చేశారని కల్లూరు పట్టణానికి చెందిన టి శిరీష సోమవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు. కల్లూరు లోని రామా నగర్ కి చెందిన టి శిరీష ఎంఏ చదువుకొని ఇంటి దగ్గరే ఉంటూ 2021లో రేషన్ షాపులకు నోటిఫికేషన్ విడుదల చేయగా షాప్ నెంబర్ 22 32 002 కు దరఖాస్తు చేసుకున్నానని నవంబర్ 21వ తేదీ 2021, సంవత్సరంలో జరిగిన రాత పరీక్షకు తాను హాజరయ్యానని తెలిపారు. తనకు అన్యాయం జరిగిందని అనుమానం వచ్చి ఆర్టిఏ ద్వారా తాను రాసిన పరీక్ష పేపర్ తో పాటు ఇంటర్వ్యూ పిలిచిన అభ్యర్థుల మార్కులు వివరాలు కోసం దరఖాస్తు చేయగా అందులో పరీక్ష 80 మార్కులు పెట్టగా 57 మార్కులు తనకు వచ్చాయని, ప్రస్తుత ఎంపికకాబడిన అభ్యర్థికి 46 మార్కులు వచ్చాయని, ఆర్టిఏ ద్వారా ఇచ్చిన సమాచారం ప్రకారం తెలిసింది. ఒకటిన్నర సంవత్సరం అనంతరం ఇంటర్వ్యూ 2023, మే లో నిర్వహించగ తాను దరఖాస్తు చేసుకున్న షాప్ కి ఒక పోస్ట్ కి ఐదుగురిని పిలిచి ఇంటర్వ్యూ చేశారని ఆరోజు ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థి ఇంటర్వ్యూ కూడా హాజరుకాకుండానే ఇంటర్వ్యూలో 20 మార్కులు గాను 19 మార్కులు వేసి, తనకు ఏడు మార్కులు వేశారు .ఆమెకు 65 మార్కులు వచ్చినట్టు చూపించి ఎంపిక చేసినట్లు ఆర్టిఏ సమాచారం లో నాకు అధికారులు అందించిన వివరాల్లో ఉందని తెలిపారు. ఆ షాప్ పరిధిలో ఆమె నివాసం కూడా లేదని అయినా గాని ఇంటర్వ్యూకి రాకుండానే 19 మార్కులు వేసి ఎంపీక చేశారంటే అవకతవకలు జరిగాయని స్పష్టం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు దరఖాస్తు ఇచ్చానని విచారణ చేసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నట్లు తెలిపారు.

# రామాలయంలో పవిత్రాధివాసం నిర్వహణ

## నేడు భద్రాద్రి రామయ్యకు పవిత్రారోపణం



**భద్రాచలం ఆగస్టు 24 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో సోమవారం పవిత్రోత్సవాల్లో భాగంగా పవిత్రాధివాసం కార్యక్రమంను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ముందుగా విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, అగ్నిప్రతిష్ట , చతుస్థానార్చనం తదితర ప్రత్యేక పూజలను వైదిక బృందం నిర్వహించారు. అనంతరం పవిత్రాలను అదివాసం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని అందులోకి ఆవాహన గావించి పవిత్రాదివాసం నిర్వహించారు. అనంతరం శ్రీరామసేవ మండపలోని యాగశాల వద్ద పవిత్రాలకు పూజలు నిర్వహించారు. కాగా నేడు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక స్నపనం నిర్వహించి ఆలయంలోని మూలమూర్తులతో పాటు రామాలయంలో అందరూ దేవతామూర్తులకు, ఆలయ శిఖరాలకు పవిత్రాలను ధరింపజేస్తారు. ఈ కార్యక్రమంలో వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య శిబిరం ఏర్పాటు



**ఆళ్లపల్లి ఆగస్టు 24(జనం సాక్షి)**

మండల కేంద్రంలోని రాయపాడు గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య బృందం పరీక్షలు నిర్వహించగా 15 మందికి ఆపరేషన్ చేయవలసి వస్తుందని మరో 12 మందికి కళ్ళజోళ్ళు ఇస్తామని వైద్య సిబ్బంది తెలిపారు రాయపాడు గ్రామపంచాయతీ ప్రజల తరపున ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య హాస్పటల్ వైద్య బృందం మా ఊరికి వచ్చి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్,గ్రామ పెద్దలు,ప్రజలు, సర్పంచ్,ఉప సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.




## సమయపాలన పాటించని మెనూ అమలు చేయని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్ జనార్దన్ పై చర్యలు తీసుకోవాలి

### హాస్టల్స్ పై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ప్రవీణ్

**ఖమ్మం, (జనంసాక్షి) :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ప్రవీణ్ మాట్లాడుతూ ఖమ్మం నగర కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్మెట్రిక్ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ జనార్ధన్ సమయపాలన పాటించకుండా తనకు ఇష్టం వచ్చినప్పుడు హాస్టల్ కు వచ్చి వెళ్తా ఉన్నాడని. కనీసం విద్యార్థులు ఎంతమంది హాస్టల్లో ఉన్నారు. వారికి భోజనం వండేదానికోసం గాని టిఫిన్ పెట్టేదాని కోసం గానీ ఏం సరుకులు ఇవ్వాలి ఏం కూరగాయలు ఇవ్వాలి అనేటువంటిది పట్టించుకునే దుస్థితి కూడా లేదని అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఇచ్చినటువంటి మెనూ కూడా పాటించకుండా తనకు ఇష్టం వచ్చిన పద్ధతిలో విద్యార్థులకు వండి పెడుతూ ఉన్నటువంటి పరిస్థితి హాస్టల్ లో ఉందని ఖమ్మం డివిజన్ కు సంబంధించిన ఏటీడీవో అదేవిధంగా జిల్లా డిడి పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా వార్డెన్స్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తరచుగా హాస్టల్స్ పై అధికారుల పర్యవేక్షణ ఉంటే వార్డెన్లు సరైన పద్ధతిలో పనిచేస్తారని మెనూ అమలు పరుస్తారని అధికారులు తక్షణమే నిర్లక్ష్యం వీడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ డివిజన్ నాయకులు శ్యామ్ లోహిత్ కుమార్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### బుల్లెట్ రైలు మార్గం మార్చొద్దు

# కోదాడను విస్మరించొద్దు..

*అలైన్‌మెంట్ మార్చొద్దు.. భవిష్యత్ తరాల కోసం రైలుమార్గం సాధించాలి.*

*అఖిలపక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.*

**కోదాడ, జనం సాక్షి:**

హైదరాబాద్?అమరావతి?చెన్నై నగరాలను అనుసంధానించే ప్రతిపాదిత హైస్పీడ్ బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను మార్చకుండా గతంలో ప్రతిపాదించిన విధంగానే సూర్యాపేట?కోదాడ మీదుగా రైలుమార్గాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఆయన అధ్యక్షతన బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. కోదాడ మీదుగా బుల్లెట్ రైలు వెళ్లాలనేది తన వ్యక్తిగత డిమాండ్ కాదని, నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష, భవిష్యత్ తరాల అవసరమని స్పష్టం చేశారు. రైల్వే అలైన్‌మెంట్ నిర్ణయించేటప్పుడు ప్రస్తుతం ఉన్న పరిస్థితులతో పాటు రాబోయే 50?100 ఏళ్ల అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కోదాడ మీదుగా బుల్లెట్ రైలు వెళ్లేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వే శాఖపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ అంశంపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార, ఉపాధ్యాయ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, యువత, ప్రజలను కలుపుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలైన్‌మెంట్ మార్చొద్దు.. కోదాడ మీదుగానే బుల్లెట్ రైలు వెళ్లేలా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు.అఖిలపక్ష సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, వ్యాపార, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరై బుల్లెట్ రైలు కోదాడ మీదుగా వెళ్లాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు.



# డ్రగ్స్ కు విద్యార్థులు, యువత ఎట్టి పరిస్థితుల్లోనూ బానిస కావద్దు

## డీఎస్పీ అరుణ్ కుమార్..





**భద్రాచలం ఆగస్టు 24 (జనంసాక్షి)**

యువత, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్దాలు, గంజాయికి బానిస కావద్దని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం భద్రాచలం జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ భద్రాచల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ భద్రాచల పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ అరుణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటి ప్రభావం మరియు వాటికి దూరంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ మొదట సరదాగా లేదా స్నేహితుల ఒత్తిడితో ప్రారంభమైనప్పటికీ, క్రమంగా తీవ్రమైన వ్యసనంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యంతో పాటు చదువు, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు ప్రజలు డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఉన్నప్పుడు పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. విద్యార్థులు ఏవైనా సమస్యలను ఎదుర్కొంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ పట్టణ ఇంచార్జ్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో చదువు అత్యంత ముఖ్యమైనదని, తమ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలని అన్నారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మిర్చి వ్యాపారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులతో సమావేశం

**మధిర, ఆగస్టు 24 (జనంసాక్షి) :**

మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీల యజమానులు మిర్చి వ్యాపారులతో సోమవారం మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ పరిధిలో మిర్చి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులు తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలని చైర్మన్ సూచించారు. మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ పొందిన అనంతరం మాత్రమే వ్యాపార కార్యకలాపాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మిర్చి వ్యాపారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు మార్కెట్ కమిటీ సూచనలను అంగీకరించి, నిబంధనల ప్రకారం ట్రేడింగ్ లైసెన్సులు తీసుకోవడానికి సమ్మతించారు. మార్కెట్ కమిటీ పరిధిలో వ్యాపార కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ తనిఖీ బృందం టీమ్ లీడర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్ జె. నరేందర్ , తనిఖీ బృందం సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, మిర్చి వ్యాపారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులు పాల్గొన్నారు.

# సారంపల్లి మల్లారెడ్డి ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం



**ఖమ్మం , ఆగస్టు 24 ( జనంసాక్షి )**

తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అనేక రైతు ఉద్యమాలు నిర్వహించి. రైతాంగ సమస్యలపై. నీటిపారుదల సమస్యలపై. ప్రాజెక్టుల నిర్మాణం. ప్రపంచ వాణిజ్య ఒప్పందాలపై అనేక విశ్లేషణలు చేసి వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి ఆయన ఈరోజు ఉదయం 3 గంటలకు నిమ్స్ హాస్పటల్లో అనారోగ్యంతో మరణించడం దురదృష్టకరమని రైతాంగానికి వ్యవసాయ కూలీలకు శ్రామిక ప్రజానీకానికి సిపిఎం పార్టీకి ఆయన మరణం తీరని లోటని మల్లారెడ్డి గారి ఆశయ సాధన కోసం సిపిఎం నిరంతరం కృషి కలుపుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన సారంపల్లి మల్లారెడ్డి గారి సంతాప సభ జరిగింది ఈ సభలో పోతినేని .నున్న మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట తాలూకాలో రైతాంగ ఉద్యమాలలో చురుగా పాల్గొన్నారు డివిజన్ కార్యదర్శిగా 1973 ప్రాంతంలో పనిచేశారని భూస్వాములకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజానీకం కోసం రైతు కూలీల కోసం చిన్న సన్నకారు రైతుల హక్కుల కోసం ఉద్యమాలు చేపట్టారని అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా అశేష కృషి చేశారని అనేక ఉద్యమాలు రైతాంగ పోరాట ఉద్యమాలు నిర్వహించారని అన్నారు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అంతర్జాతీయ జాతీయ ఆర్థిక రాజకీయ పరిస్థితులపై అనేక విశ్లేషణలు చేసి అమరికను సామ్రాజవాదుల దోపిడిని. ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంక్ లి టి ఓ ఒప్పందాల వల్ల భారతదేశానికి కలిగే నష్టాలను అనేక పత్రికల్లో వ్యాసాలు రాసేవారని అనేక టీవీ చానల్స్ లలో సమగ్రమైన విశ్లేషణ చేసి నా వ్యక్తి మల్లారెడ్డి అని అన్నారు. రాష్ట్ర నది జలాలపై సమగ్ర బుక్కును కూడా రచించారు. భారతదేశంపై సామ్రాజవాదులు విధిస్తున్న షరతులు. అమెరికా వాణిజ్య ఒప్పందాల వల్ల వ్యవసాయ రంగంపై కలిగే నష్టాలను విశ్లేషించి చెప్పేవారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు ప్రవేశపెట్టినప్పుడు ఆ బడ్జెట్లో రైతాంగానికి కేటాయించిన కేటాయింపులు సమగ్రంగా లేవని వ్యవసాయ రంగం అభివృద్ధి కావాలంటే కీలకంగా కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో నిధులను ఎక్కువ కేటాయించాలని ప్రభుత్వ రంగం ఆధ్వర్యంలో విత్తన అభివృద్ధి జరగాలని. రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు పండించిన పంటలో సగభాగం ప్రభుత్వమే రైతాంగానికి చెల్లించాలని అనేక అంశాలను విశ్లేషించి చెప్పేవారు. రైతాంగ ఉద్యమంతో పాటు శ్రామిక వర్గాల హక్కులు. అన్ని వర్గాల ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాలలో కీలక పాత్ర వహించారు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా అనేక సంవత్సరాలు కొనసాగారు. ప్రజా సంఘాల ఉద్యమాలలో పనిచేస్తున్న కార్యకర్తలకు రాజకీయ చైతన్యాన్ని కల్పిస్తూ అనేక సూచనలు సలహాలు అందించేవారు మల్లారెడ్డి గారికి ఆరోగ్యం సక్రమంగా లేకపోయినా సిపిఎం పార్టీ పనిలో రైతు సంఘం పనిలో నిరంతరం ముందుండేవారు తన తుది శ్వాస వరకు ఎత్తిన జెండా దించకుండా తన భుజస్కాంతాలపై ఎర్రజెండా మోస్తూ చివరి శ్వాస వరకు గొప్ప మార్క్సిస్టుగా ఉన్నత విలువలతో జీవనం కొనసాగించిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి గారు అని వారి మరణం రైతాంగ ఉద్యమాలకు ప్రజా సంఘాల ఉద్యమాలకు సిపిఎం పార్టీకి తీరని లోటని వారి సంతాప సభ సందర్భంగా మల్లారెడ్డి గారికి విప్లవ జోహార్లు అర్పించారు వారి ఆశయ సాధన కోసం మునుముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సంతాప సభలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, నందిపాటి మనోహర్, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎస్.కె.వి.ఏ.మీరా, బోడపట్ల సుదర్శన్, మెరుగు రమణ, బషీర్, జిల్లా నాయకులు ప్రకాష్, దేవేంద్ర, బొడ్డు మధు, ప్రవీణ్, వై.శ్రీనివాస్ రావు, ఆఫ్జల్, పుల్లయ్య, జావీద్, వీరారెడ్డి, జి.శ్రీదేవి, వసుందర తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం బస్టాండ్ లో గంజాయి పట్టివేత

భద్రాచలం ఆగస్టు 24 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలోని ఆర్టీసీ బస్టాండులో సోమవారం 18.830 కిలోల గంజాయిని భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్ కు చెందిన అజయ్ సైనీ, ఉజ్వల్ సైనీలను అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 23న రాత్రి 8.15 గంటల సమయంలో బస్టాండ్ లో మరో బస్సు కోసం వేచి ఉన్న వీరి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు తనిఖీ చేశారు. రెండు ట్రాలీ బ్యాగుల్లోని 10 ప్యాకెట్లలో గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సుక్మా నుంచి గంజాయిని తీసుకుని బెంగళూరులోని హోస్కోటేకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అక్కడ సతీష్ అనే వ్యక్తికి అప్పగించాల్సి ఉందని, మహమ్మద్ అష్రఫ్ ఖురేషీ సుక్మా వద్ద గంజాయిని తమకు అప్పగించినట్లు నిందితులు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.9.41 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లు, రెండు ట్రాలీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. సరఫరాదారు, స్వీకర్త పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

### తెలంగాణ ఉద్యమకారుల విజయోత్సవ సభను

# జయప్రదం చేయండి

**తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తల్లపురెడ్డి నర్సిరెడ్డి**

**కల్లూరు ఆగస్టు 24(జనంసాక్షి)**

ఈనెల 26వ తేదీన బషీర్ బాగ్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తల్లపురెడ్డి నర్సిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 1969 నుండి ప్రత్యేక తెలంగాణా సాధన ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఉచిత విద్య, వైద్యం, ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గడిసిన 12 సంత్సరములుగా రాష్ట్ర హైకోర్టులో పోరాటం చేసిన మూలంగా 49 మంది ఉద్యమకారులను గుర్తించి, గౌరవ రాష్ట్ర హైకోర్టు వారు ఉద్యమకారులకు పెన్షన్లు, 250 గజాల ఇంటిస్థలం విద్యా, ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలిని జులై నెల 30 వ తేదీన తుది తీర్పు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భముగా 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నలమాస స్వామి అధ్యక్షతన హైదరాబాద్, బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విఠల్, తక్కెళ్ళ రాజేశ్వరరావు, మంద ఎల్లయ్య, జూలూరి గౌరీ శంకర్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో తొలి తెలంగాణా ఉద్యమకారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మైనార్టీ మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు- 24 ( జనంసాక్షి ): తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో మైనారిటీ మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కమ్యూనిటీ ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటు కొరకు ఖమ్మం జిల్లాకు చెందిన అర్హులైన మైనారిటీస్/ముస్లిం ఎన్జీవోలు/ బైతుల్మాల్ సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే సంస్థలు మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతంలో 240 చదరపు గజాల భూమిని కలిగి ఉండాలని, పూర్తి ప్రాజెక్టు రిపోర్టుతో పాటు గత మూడు సంవత్సరాల వార్షిక నివేదికలు, ప్రోగ్రెస్ రిపోర్టు, వర్క్ ఆర్డర్ల విలువ, ప్రొడక్షన్ వివరాలను సమర్పించా లని తెలిపారు. అలాగే ప్రొవిజినల్ బ్యాలెన్స్ షీట్తో పాటు గత 3 సంవత్సరాల ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్లు, ఆడిట్ నివేదికలు, బ్యాంక్ స్టేట్మెంట్లు సమర్పించాల్సి ఉంటుం దని పేర్కొన్నారు.ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా, కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు ట్రస్ట్ డీడ్ కాపీ, ట్రస్టీల వివరాలు, ప్రతిపాదిత ప్రదేశం, అక్కడ ఉన్న ప్రాథమిక సౌకర్యాల ఫొటో కాపీలను దరఖాస్తుతో పాటు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తెలిపారు. అర్హతలు కలిగిన ముస్లిం మైనారిటీలు తమ దరఖాస్తులను ఆగస్టు 31వ తేదీలోపు కలెక్టరేట్ లో ఉన్న జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, రెండవ అంతస్తు, రూమ్ నెం. ఎ-29లో సమర్పిం చాలని ఆయన సూచించారు. ఇతర వివరా లకు 9704003002 నంబర్ లో సంప్ర దించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జ్ నిష్కా పాత్రుడు కు ఘన సన్మానం

మధిర, ఆగస్టు 24 (జనంసాక్షి): మధిర కోర్టు ప్రాంగణంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి నిష్కా పాత్రుడు సీనియర్ సివిల్ జడ్జిగా ,గద్వాల జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి గా పదోన్నతి పొంది బదిలీపై రిలీవ్ అవుతున్న సందర్భంగా, మధిర బార్ అసోసియేషన్ , ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి దీప్తి వేముల హాజరై న్యాయమూర్తి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ని ఏపీపీ జన్ను భద్రయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు , వాసంశెట్టి కోటేశ్వరరావు,చింతల గోపాల్,కట్టా పూర్ణ చంద్రరావు,పుల్లారావు,నెల్లూరి రవి,అబ్రహాం,జ్ఞానేష్, గంధం శ్రీనివాస్, సునీత, మాధురి, సంధ్య వెంకట్రావు,సతీష్, రమేష్ తదితర న్యాయవాదులు, మూడు కోర్టుల కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు సిబ్బంది మరియు న్యాయవాదుల గుమస్తాలు కలిసి సత్కరించి, వారి పదోన్నతికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి సేవలను న్యాయ వ్యవస్థ పట్ల వారు చూపిన అంకితభావాన్ని పలువురు కొనియాడారు. ఆమె భవిష్యత్ న్యాయ సేవా ప్రస్థానం మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.మధిర బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఏపీపీ కోర్టు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని న్యాయమూర్తికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.




## అధికారులు ప్రజల సమస్యలు త్వరగా తీర్చాలి : ఎంపీడీవో..

**ప్రజావాణిలో వచ్చిన పిటిషన్ ను బాధ్యతతో పరిష్కరించాలి..**

కొత్తగూడెం క్రైమ్ ,ఆగస్టు24 (జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరై ప్రజల నుంచి పిటిషన్లు స్వీకరించారు.

ఈ సందర్భంగా మొత్తం 17 పిటిషన్లు అందగా, శాఖల వారీగా:
హౌసింగ్ శాఖ ? 10
ఏపీఎం ? 1
విద్యుత్ శాఖ ? 2
రెవెన్యూ శాఖ ? 1
ఎంపీఓ ? 3

పిటిషన్లను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి, పిటిషన్లను త్వరితగతిన క్లోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పి. రాజారావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి పిటిషన్పై బాధ్యతతో స్పందించి, పరిష్కార వివరాలను నమోదు చేయాలని సూచించారు.

# కార్యకర్తలు అధైర్య పడవద్దు

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..



పినపాక, ఆగస్టు24(జనం సాక్షి): చిల్లర రాజకీయాలతో, తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తే భయపడే వ్యక్తిని కానని పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బి ఆర్ ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కరకగూడెం మండలం, గొల్లగూడెం కొత్తగూడెం గ్రామం నుండి ర్యాలీగా బయలుదేరి ప్రధాన రహదారిపై ప్రతి గ్రామంలో వేచి ఉన్న కార్యకర్తలకు అభివాదాన్ని, విజయ సంకేతాన్ని చూపిస్తూ భారీ ర్యాలీగా బిఆర్ఎస్ కార్యకర్తల విజయ నినాదాలతో బయ్యారం క్రాస్ రోడ్ చేరుకున్న అనంతరం జనసంద్రంగా మారిన బి ఆర్ ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక తప్పుడు మహిళతో అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చేయాలని, జైలుకు పంపించి వ్యక్తిత్వ హననానికి గురిచేయాలని చూశారన్నారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలను బెదిరించాలనే పైశాచిక బుద్ధితో ప్రయత్నాలు చేశారని, కానీ న్యాయస్థానం మీద నమ్మకంతో తాను చేసిన న్యాయపోరాటంలో గెలవడమే కాకుండా ఎఫ్ఐఆర్ నమోదైన కొన్ని గంటల్లోనే తప్పుడు కేసుగా న్యాయస్థానం ద్వారా విచారణ చేయించి రుజువు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి గుడ్డలు ఊడదీసి కొట్టే రోజులు త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తీసుకురానున్నారని , 2028 – 2029 లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కకుండా తెలంగాణ ప్రజలు చేయబోతున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు పెట్టవద్దని కార్యకర్తలకు సూచించారు. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు రేగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా " ప్రజావాణి "

**తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వరరావు**

పినపాక, ఆగస్టు24(జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీనివాస్రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావుతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి 12 దరఖాస్తులు స్వీకరించి, ఆన్లైన్లో నమోదు చేసి రసీదులు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రజల నుంచి సమస్యలతో కూడిన 12 వినతి పత్రాలను స్వీకరించడం జరిగినదని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. రెవిన్యూ శాఖ 7, విద్యుత్ శాఖ 1, పంచాయతీరాజ్ శాఖ 4 తో కూడిన వినతి పత్రాలను మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో అందజేయడం జరిగింది.ప్రజావాణిలో వచ్చిన 12 దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి ఆన్లైన్ చేసినట్లుగా ఆయన తెలియజేశారు. దరఖాస్తు దారు ప్రజావాణిలో ఇచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ స్టేటస్ చరవా?ణి ద్వారా సైతం చెక్ చేసుకోవచ్చని తెలిపారు.అధికారులు ప్రతి వినతిని పరిశీలించి సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డాక్టర్ ఉజ్వల, హాస్టల్ వార్డెన్లు ప్రదీప్ రెడ్డి, సతీష్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.




# గురుకుల టెండర్ లలో గోల్మాల్..

## అనాహరులకు టెండర్ లు ఆరోపణలు కలెక్టర్ తనిఖీకి డిమాండ్..

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు24 (జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కళాశాలలకు సరఫరా చేసే మటన్ చికెన్ టెండర్ల ప్రక్రియ తీవ్ర విమర్శలకు దారి తీసినట్లు సమాచారం. అధికారులు కొంతమంది పెద్ద కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిబంధనలను పాతర వేసి ఉల్లంఘించారంటూ జిల్లా కలెక్టర్ కు చాలామంది టెండర్ దారులు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా టెండర్ దారుల డిమాండ్ లు, నిబంధనలు అధికారులు ఉల్లంఘించా రంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జి.ఎస్.టి, ఈ ఎం డి , ఐ టి ఆర్ , ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ , కుల ధ్రువీకరణ, అనుభవ అర్హతలు వెరిఫికేషన్ లో కొందరికే మినహాయింపులు ఇచ్చారనే వాదనలు సందేహాలు అధికంగా వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా టెండర్ల ప్రక్రియ గడువు ముగిశాక అనగా ఆగస్టు 13న జరిగిన టెండర్ లో సమయం ముగిసిన పత్రాలు స్వీకరించారని సంతకాలు లేని టెండర్లను పరిగణంలోకి తీసుకున్నారని టెండర్ దారులు ఆరోపించారు. అధికారులు కలెక్టర్ వీడియో ఆధారాలు పరిశీలన చేపట్టాలని బయట నుంచి పత్రాలు తెచ్చి కొందరికి లబ్ధి చేకూరే విధంగా ఏర్పాటు చేశారని వాటిని వీడియో ఆధారాలను తనిఖీ చేసి విచారణ చేపట్టాలని కోరారు. అగ్ర కులాల వారికి టెండర్ లు ఇవ్వడం వల్ల ఎస్సీ, ఎస్టీ ,మహిళ కాంట్రాక్టర్ లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇతర రాష్ట్రాల చిరునామాలు ఉన్నవారికి అవకాశాలు కల్పించేలా కుట్ర చేశారనే విమర్శలు అధికంగా వెలువెత్తాయి. విచారణ పూర్తయ్యే వరకు ఆర్డర్లు ఇవ్వద్దని పారదర్శకత లేకపోతే టెండర్లను రద్దుచేసి రిటెండర్ నిర్వహించాలని దరఖాస్తు చేసుకున్న టెండూ దారులు స్పష్టం చేశారు దీనిపై జిల్లా





యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టి న్యాయబద్ధంగా చట్టబద్ధంగా అర్హులకు టెండర్లు ఇవ్వాల్సిందిగా కోరారు. కొందరు టెండర్ దారులు కలెక్టర్ స్పందన కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం.

### ఉద్యోగులు సాలరీ బ్యాంక్ అకౌంట్ ప్రయోజనాలపై

# అవగాహన కలిగి ఉండాలి

### అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు -24 (జనంసాక్షి)**
ప్రభుత్వ ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బ్యాంకులతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఉద్యోగుల సాలరీ అకౌంట్ లకు భీమా ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల వరకు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1 కోటి వరకు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి వరకు, శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్ అందుబాటులో ఉందని వివరించారు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ (ఎస్‌జీఎస్‌పీ)లో ఉద్యోగుల నికర నెలవారీ వేతనం ఆధారంగా రోడియం, ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్ అనే ఐదు కేటగిరీలు ఉన్నాయని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా వేతనం పొందే వారికి రోడియం, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ప్లాటినం, రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు డైమండ్, రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు గోల్డ్, రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం పొందే వారికి సిల్వర్ కేటగిరీలు వర్తిస్తాయని వివరించారు.

**ఉన్నత విద్య, బాలిక వివాహ ప్రయోజనాలు**
సాలరీ అకౌంట్ ద్వారా ఉన్నత విద్యకు రూ.10 లక్షల వరకు, బాలిక వివాహానికి రూ.10 లక్షల వరకు ప్రయోజనం అందుబాటులో ఉందని తెలిపారు. బాలిక వివాహ ప్రయోజనం 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల గరిష్టంగా ఇద్దరు బాలికలకు వర్తిస్తుందని వివరించారు.బ్యాంకింగ్ సౌకర్యాల్లో భాగంగా లాకర్ ఛార్జీలపై 50 శాతం రాయితీ, ఎస్‌బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత లావాదేవీలు, నెలకు 25 లీవుల మల్టీ-సిటీ చెక్‌బుక్, రూ.50 వేల థ్రెషోల్డ్‌తో ఆటో స్వీప్ సదుపాయం, నిర్దిష్ట సేవలపై ఉచిత ఛార్జీలు, డీడీ/ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా నాలుగు రెమిటెన్స్‌ల వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.రూపే డెబిట్ కార్డు ద్వారా అర్హత కలిగిన ఉద్యోగులకు దేశీయ విమానాశ్రయ లాంజ్ సదుపాయం, అంతర్జాతీయ లాంజ్ సదుపాయం, మేక్‌మై ట్రిప్‌పై 10 శాతం రాయితీ, వార్షిక ఆరోగ్య పరీక్ష, అర్హత కలిగిన ఉన్నత కేటగిరీ కార్డులకు ఒక సంవత్సరం అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ వంటి అదనపు ప్రయోజనాలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. కార్డు ద్వారా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద, వైకల్య బీమా, రూ.1 కోటి వరకు విమాన ప్రమాద బీమా కూడా లభిస్తుందని వివరించారు.
ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా ప్రయోజనాలు కల్పించే రిష్తే అకౌంట్ సూట్ క్రింద గరిష్టంగా నాలుగు ప్రత్యేక కుటుంబ ఖాతాలు తెరవవచ్చని తెలిపారు. ప్రతి ఖాతాకు ఉచిత డెబిట్ కార్డు, లాకర్ అద్దెలో 10 శాతం రాయితీ, ప్రతి వయోజన కుటుంబ సభ్యునికి రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.

**ప్రతి ఉద్యోగి తన సాలరీ అకౌంట్ ను పరిశీలించుకోవాలి**
ప్రతి ఉద్యోగి తన ఎస్‌బీఐ ఖాతా సాలరీ అకౌంట్ గా కొనసాగుతోందో లేదో తప్పని సరిగా పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. శాలరీ అకౌంట్ ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను ఉద్యోగులు పూర్తిగా తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని, ఖాతా విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బ్యాంకు మేనేజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన శాలరీ అకౌంట్ ద్వారా పొందుతున్న ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై సందేహాలు ఉన్న ఉద్యోగులు బ్యాంకు మేనేజర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అన్ని కార్యాలయాల్లోని సిబ్బందికి ఈ శాలరీ ప్యాకేజీకి సంబంధించిన సమాచారాన్ని అందించాలని సూచించారు.సాలరీ అకౌంట్ సంబంధిత వివరాలు, సందేహాల నివృత్తి కోసం ఐడీఓసీ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సునీతను 9573350305 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్‌బీఐ ఆర్‌బీఓ చీఫ్ మేనేజర్ రామ్ బరణ్, ఎల్డిఎం రవి ప్రసాద్, ఎస్‌బీఐ జెడ్‌పీ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం, రోటరీ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గౌతమి, ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ సునీత, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

# ఆటో కార్మిక జేఏసీ

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 24 (జనం సాక్షి )**
స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు ఆటో మోటార్ వర్కర్స్ ఆధ్వర్యంలో మోటారంగం జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ అధ్యక్షతన జరిగిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కమర్తపు మురళి, నగర అధ్యక్షుడు నరాల నరేష్ మోహన్ నాయుడు మాట్లాడుతూ నిన్న నాయకుల తో జరిగిన చర్చలలో ఆటో మోటార్ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఉంటుందని పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియజేశారు త్వరలోనే మాసమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని వారు తెలియజేశారు . నాయకులు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జే ఏ సి నాయకులు ఉపేందర్, సత్తార్ మియా, కంకణాల శ్రీనివాస్ గాడు రవీందర్ శ్రీకాంత్ రావుల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరేందర్ రెడ్డి నగర అధ్యక్షుడు తోట సైదులు పార్లమెంట్ అధ్యక్షుడు కటకూరి ఉమా రావు మరియు యూనియన్ నాయకులు మైస ఆంజనేయులు , రఫీ , లక్ష్మీనారాయణ , సలీం , ముల్లర్ , నాయుడు , జానీ మియా, మేకల వినోద్, పందు , కృష్ణమాచారి , శేఖర్ , వెంకటేశ్వర్లు , శివరాత్రి నాగేశ్వరావు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# 22ఏ భూములపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 24(జనంసాక్షి)**
విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతోందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ప్రకటించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోటేశ్వరరావు ఆరోపించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత, రుణమాఫీ కోసం ఆశగా ఎదురుచూస్తున్న రైతులు, పంటల కొనుగోళ్లలో సమస్యలు ఎదుర్కొంటున్న అన్నదాతలు, ఉపాధి అవకాశాల కోసం చూస్తున్న నిరుద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పన విషయంలో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శిం చారు.ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇంకా పరిష్కా రానికి నోచుకోలేదని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు సామాన్యులకు తీవ్ర భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు.

**22ఏ జాబితాపై సమాధానం చెప్పాలి**
22ఏ నిషేధిత భూముల జాబితా వ్యవహారంలో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోటేశ్వరరావు ఆరోపించారు. భూములు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు పూర్తిచేసుకున్న తర్వాత కూడా రికార్డుల్లో తలెత్తుతున్న వివాదాల కారణంగా ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. భూముల రికార్డులపై పూర్తి పారదర్శకత తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు.సామాన్యుల భూములకు ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వం.. పెద్ద సంస్థలకు భూముల కేటాయింపుల్లో ఏ విధానాన్ని అనుసరిస్తోంది? అని ఆయన ప్రశ్నించారు. ఫీనిక్స్ తదితర సంస్థలకు భూముల కేటాయింపులపై పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. భూముల స్వభావం, కేటాయింపు విధానం, అనుసరించిన నిబంధనలు, ప్రభుత్వానికి జరిగిన ప్రయోజనం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, అటవీ, దేవాదాయ భూముల విషయంలోనూ సమగ్ర పరిశీలన జరపాలని అన్నారు. 22ఏ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. భూముల విషయంలో సామాన్యులకు ఒక న్యాయం, పెద్ద సంస్థలకు మరో న్యాయం ఉండకూడదని ఆయన అన్నారు.

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇక పోరాటమే**
ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని కూడా కోటేశ్వరరావు ప్రస్తావించారు. అర్హులైన



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియను ప్రభుత్వం ఇకనైనా వేగవంతం చేయాలని కోరారు. ఏళ్లుగా సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.ఇళ్ల స్థలాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే జర్నలిస్టుల తరపున బీజేపీ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయపరమైన పోరాటాన్ని కూడా కొనసాగిస్తామని తెలిపారు.విద్యార్థుల ఫీజు బకాయిలు, 22ఏ భూముల వ్యవహారం, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే బీజేపీ ప్రజల పక్షాన మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు సుబ్బారావు, కృష్ణయ్య, రుద్రగాని మాధవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా సీతారామ కెనాల్ బ్రిడ్జి- ప్రమాదం పొంచి ఉంది

**బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జిపై అడుగు లోతు వరకు గుంతలు ఏర్పడటంతో పాటు ఇనుప రాడ్లు పైకి తేలి కనిపిస్తున్నాయి. దీంతో నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే కొద్దికాలానికే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గుంతల్లో వాహనాల చక్రాలు పడటంతో అదుపుతప్పే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రమాద ముప్పు మరింత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. శాశ్వత మరమ్మతులు చేపట్టాలి రద్దీగా ఉండే ఈ బ్రిడ్జిపై తాత్కాలికంగా గుంతలు పూడ్చడం కాకుండా పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మతులు చేప ట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ నాణ్యతపై కూడా సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల నుంచి వివిధ రకాల పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం, ప్రజల భద్రతకు సంబంధించిన మౌలిక వసతుల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని వాహనదారులు పేర్కొంటు న్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందిం చే పరిస్థితి రాకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జిని పరిశీలించి, గుంతలు, పైకి తేలిన ఇనుప రాడ్లను తొలగించి, నాణ్యతా ప్రమాణాలతో శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# పెండింగ్ కేసులపై వేగం పెంచాలి

## ఎస్పీ రోహిత్ రాజు..



**○ గ్రేవ్, ప్రాపర్టీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం..**

**బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)**

పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యతతో కూడిన దర్యాప్తు ద్వారా సత్వర పరిష్కారం చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ స్వాగతం పలకగా, పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ.. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సిబ్బందికి సూచించారు. కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి పోలీస్ స్టేషన్‌లో నమోదైన యూఐ, గ్రేవ్, ప్రాపర్టీ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా దొంగతనం, ప్రాపర్టీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని రికవరీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గత నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు.

### ఆధునిక సాంకేతికతను వినియోగించాలి

స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ.. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ–సాక్ష్య, నాట్‌గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ తనిఖీలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు ఎం. ప్రసాద్, రామ్మూర్తితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో రూ.6.89 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## చింత చెట్టు కింద రచ్చబండ నిర్వహించిన ఎమ్మెల్యే

**ములకలపల్లి ఆగస్టు 24 జనంసాక్షి :**

ములకలపల్లి మండలంలో ప్రజల మౌలిక వసతులకు, అభివృద్ధికి పనులకు పెద్దపీట వేస్తూ సోమవారం రూ. 6.89 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. పాతగుండాలపాడులో రూ. 6 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 12 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పాత గుండాలపాడు గ్రామంలో రచ్చబండ రూపంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. అన్ని శాఖల మండల అధికారులు పాల్గొని అక్కడ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు తెలిపారు. తిమ్మంపేట పంచాయతీ



అనందపురం ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలతో శంకుస్థాపన, పొగళ్లపల్లి పంచాయతీ కొబ్బరిపాడు ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్‌కు రూ. 7 లక్షలు, సెకండరీ స్కూల్ సెంటర్ కాంపౌండ్ వాల్‌కు రూ. 5 లక్షలు, రాజుపేట ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్‌కు రూ. 15 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, తాసిల్దార్ స్వాతి బిందు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్ఐ మధు ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు, ఇతర మండల అధికారులు, సర్పంచులు కారం వెంకటేష్, కుంజా వినోద్, మడకం రవి, తుర్రం శ్రీనివాసరావు, కల్లూరి కిషోర్, ఈర్ల రామ్మోహన్ రావ్, తాండ్ర ప్రభాకరరావు, గాడి తిరుపతిరెడ్డి, కారం సుధీర్, కారం రాము, సోయం నాగరాజు, కొప్పుల రాంబాబు, మడకం శ్రీనివాసరావు ఇతర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా

## పూర్తి చేయాలి: కలెక్టర్ దివాకర టిఎస్

సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, డీటీ అన్సారీ, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ రాష్ట్ర తొమ్మిదవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**టేకులపల్లి,ఆగస్టు 24(జనంసాక్షి):**

అఖిలభారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ మహాసభ పోస్టర్లు ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం కల్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన టేకులపల్లిలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలను మంచిర్యాలలో సెప్టెంబర్ 8,9 తేదీలలో జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర మహాసభలు ఖమ్మంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో జరగనున్నాయి. కేంద్ర మహాసభల సందర్భంగా సెప్టెంబర్ 28న ఖమ్మంలో వేలాది మంది రైతు కూలీలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలియజేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి రాష్ట్ర మహాసభకు 50 మంది ప్రతినిధులను, కేంద్ర సభలకు 25 మంది ప్రతినిధు లను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు భద్రాది జిల్లా నుండి 3000 మంది రైతు కూలీలను కదిలించ నున్నట్లు వారు తెలియజేశారు. రైతు కూలీల ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం భవిష్యత్తులో మరింత నిర్మాణాత్మక కృషి చేయ నున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో రైతాంగ సమస్యలపై చర్చించను న్నట్లు వివరించారు. ఈ మహాసభలలో మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాలతో చేసుకున్న అసమాన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితి నెలకొని ఉందని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు తగిన ప్రణాళికను ఇప్పటినుండి సిద్ధం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా లో భాగస్వామ్య సంఘంగా ఉన్న అఖిల భారత రైతుకుల సంఘం విషయాల ఐక్య ఉద్యమాలకు బాసటగా



నిలవను న్నదని అన్నారు. ఉదయం 3 గంటలకు అమరత్వం పొందిన రైతు నాయకులు (సిపిఎం) సారంపల్లి మల్లారెడ్డికి జిల్లా కార్యవర్గం జోహార్లు అర్పిస్తూ, సంతాపాన్ని ప్రకటించింది. తెలంగాణ రైతు ఉద్యమం లో ముఖ్య భూమిక పోషించిన సీనియర్ నాయకులై న మల్లారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఎస్.కె ఉమర్, భూక్య హర్ష, పూనెం రంగయ్య, బచ్చలి సారయ్య, గడ్డం లాలయ్య, గుగులోతు రామచంద్రు, కొమరం సత్యనారాయణ, మూడు మాలు, గోగ్గిల రాజు, కుంజ కృష్ణ, పూనం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోతి దాడిలో విద్యార్థినికి గాయాలు

**బూర్గంపహాడ్ ఆగస్టు 24 (జనంసాక్షి)**

భద్రాద్ర కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలోని పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో కోతి దాడిలో ఏడో తరగతి విద్యార్థిని గాయపడిన ఘటన సోమవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. పాఠశాలలో ఇంటర్వెల్ సమయంలో విద్యార్థినిపై కోతి అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచింది. దీంతో భయాందోళనకు గురైన బాలిక విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిపింది. వెంటనే పాఠశాల సిబ్బంది ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని బాలికను భద్రాచలం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పాఠశాల పరిసరాల్లో కోతుల సంచారం పెరిగిన నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.